## క్లుప్తంగా

### నేడు నకిరేకల్‌కు కేఏ పాల్ రాక

నకిరేకల్: ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ సోమవారం నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారని ప్రజాశాంతి పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి కదిరె కిరణ్‌కుమార్ తెలిపారు. నకిరేకల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్‌లో ఉదయం 10 గంటలకు రోడ్ షో ప్రారంభమై నోముల మీదుగా కేతేపల్లి మండల గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపహాడ్ మీదుగా కేతేపల్లి వరకు సాగుతుందని పేర్కొన్నారు. వెంకటాచారి, శ్రవణ్, మల్లన్న, రాజేశ్వరి, జగన్‌మోహన్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారుల ప్రచారం



ప్రచారం చేస్తున్న రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు

నల్లగొండ టౌన్ : నల్లగొండ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ కంప్యూటర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు దాసరి శ్రీనివాసులు, రవిబాబు, విజయ్‌కుమార్, మీన కోరారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని మర్రిగూడలో చొల్లేటి ప్రభాకర్‌తో కలిసి వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### పేద విద్యార్థులకు చేయూత



చెక్కు అందజేస్తున్న రవిప్రసాద్

నల్లగొండ: తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాంతీయ అభివృద్ధి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత యలిశాల రవిప్రసాద్ మొదటిసారిగా ఆదివారం నల్లగొండకు వచ్చారు. ఈ సందర్భంగా వైఆర్‌పీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో 8 మంది పేద విద్యార్థులకు రూ.2,19,750 ఆర్థికసాయం అందజేశారు.

### పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని ఎన్జీ, మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన వివిధ బ్యాచ్‌ల విద్యార్థులు 1988 నుంచి 1993వ సంవత్సరం వరకు ఒకే దగ్గర ట్యూషన్‌కు వెళ్లారు. కాగా అప్పటి విద్యార్థులందరూ కలిసి ఆదివారం స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆట పాటలు, నృత్యాలతో అలరించారు. అనంతరం పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు లెక్చరర్లను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు విజయనగరం శ్రీనివాస్, రాము, రమేష్, సునిత, కనకదుర్గ, ఫాతిమా, నరసింహమూర్తి, సతీష్‌కుమార్, రాంమోహన్ రావు పాల్గొన్నారు.

### ఉచితంగా గోవులు అందిస్తా



మాట్లాడుతున్న యుగ తులసి నాయకులు

మునుగోడు: తనను గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి ఉచితంగా గోవుని అందిస్తానని యుగతులసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ అన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గోరథంతో ఆదివారం ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది కాలంగా మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 500 మంది రైతులకు ఉచితంగా గోవులను అందించానన్నారు. తన రోడ్డు రోలర్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. సంగమేశ్వర్, ఉప్పునూతల ఉపేందర్, ప్రవీణ్, శివ, విజయ్, రాంబాబు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీలో చేరిక

నాంపల్లి : మండలంలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులు ఆదివారం దోటి పరమేష్ ఆధ్వర్యంలో మైనార్టీ సెల్ మండల నాయకుడు షేక్ చాంద్ పాషా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉడుత చిన్నవెంకటయ్య, మల్లయ్య, కృష్ణయ్య, శ్రీను, శంకర్, దోటి సతీష్, గుండబోయిన అంజి, నగేష్, యాదయ్య, పంగ శివ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

### ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : శివన్నగూడకు చెందిన గొల్కొండ ముత్తమ్మ శనివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ చిట్యాల సబితయాదగిరిరెడ్డి ఆదివారం మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.

# సంక్రాంతిలోపు ఇళ్లు మంజూరు చేయిస్తా



ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



వృద్ధురాలితో కోమటిరెడ్డి

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: సంక్రాంతి లోపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయిస్తానని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని పెద్దబండతోపాటు పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. 25 ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఏ ఒక్కరికీ హాని చేయలేదని, చేతనైనంత సాయం చేశానని అన్నారు. ప్రస్తుత నల్లగొండ ఎమ్మెల్యే ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడన్నారు. పేదవారింట్లో ఏ బాధ వచ్చినా తాను ఆదుకుంటానని పేర్కొన్నారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. నల్లగొండ పట్టణంలో చాలామంది పేదల పిల్లలు ఉన్నారని, వారిని చదివించే బాధ్యత తీసుకున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం సేవలను కేసీఆర్ ప్రభుత్వం అందకుండా చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. గతంలో మాదిరి రేషన్‌కార్డులు కొత్తవి ఇవ్వడంతోపాటు లబ్ధిదారులందరికీ మేలు జరిగేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్, పెళ్లి చేసుకునే ప్రతి ఆడబిడ్డకు లక్ష రూపాయలతోపాటు తులం బంగారం, విద్యావికాసం ద్వారా ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయలు, ప్రతి మహిళకు రూ.2500 ఇవ్వడంతోపాటు నాణ్యమైన బతుకమ్మ చీరలు అందిస్తామన్నారు.

**కోమటిరెడ్డి సతీమణి సబిత ప్రచారం**

నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వెంకట్‌రెడ్డి సతీమణి సబిత ఆదివారం నల్లగొండ పట్టణంలోని 14, 16, 35వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇటికాల శ్రీనివాస్, మంగమ్మ, కౌన్సిలర్లు బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, బొజ్జ శంకర్, జేరిపోతుల అశ్విని భాస్కర్, ఇటికాల శ్రీకాంత్, సూరెడ్డి సరస్వతి, నాగమణిరెడ్డి, జూలకంటి స్వాతి, సంధ్యాల, మౌనిక, కోమటిరెడ్డి మాధవి, ఉమ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న కోమటిరెడ్డి సబిత

**కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి క్రైస్తవుల మద్దతు**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆదివారం క్రైస్తవులు మద్దతు పలికారు. అనంతరం వెంకట్‌రెడ్డిని చర్చి ఫాదర్లు శాలువ, పూలమాలలతో సన్మానించారు.

**ముస్లింల మద్దతు**

కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మద్దతు తెలుపుతున్నట్లు జమైత్ ఉలుమ్ వైస్ ప్రెసిడెంట్ మౌలానా సయ్యద్ యసనుద్దీన్ కాస్మీ తెలిపారు. పట్టణంలోని మీర్‌బాగ్ కాలనీలో గల దారుల్లామ్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

**కోమటిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

కనగల్ : నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం కనగల్ మండల పరిధిలోని మార్తినేనిగూడెంలో కాంగ్రెస్ నాయకులు గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, బండమీది అంజయ్య, వాకిటి సైదులు, కుంటిగొర్ల కృష్ణయ్య, బండమీది నారాయణ తదితరులున్నారు.



'నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు.. బీఆర్‌ఎస్ పాలనకు కాంగ్రెస్‌కు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ప్రజలు మాకు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీంలతో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్నాం' అని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. 'సాక్షి'తో ఆయన ముచ్చటించారు.

\- నకిరేకల్

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తా

**ఆరు గ్యారంటీలే గెలిపిస్తాయి**

- ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలుస్తా
- ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు
- నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. బీఆర్‌ఎస్ పార్టీ గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు. కేవలం అభివృద్ధి అనే పదంతో శంకుస్థాపనలకు మాత్రమే పరిమితమైంది. కరోనా సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వెళ్లి వారికి సహాయ సహకారాలు అందించా.

**పథకాలు అర్హులకు అందేలా చూస్తా**

కేసీఆర్ రాజకీయం చేయడం లేదు. కేసీఆర్ కేవలం ఇతర పార్టీల నాయకులను కొనే వ్యాపారమే చేస్తున్నారు. దళితులకు 3 ఎకరాలు భూమి, కేజీ టూ పీజీ, ఉచిత విద్య, నిరుద్యోగ భృతివంటి పథకాల ఊసే లేదు. ఏది ఏమైనా ఈసారి కేసీఆర్‌కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు. ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తా.

**నకిరేకల్‌కు ప్రత్యేక గుర్తింపు తెస్తా..**

రానున్న ఐదేళ్లలో నకిరేకల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రతి ప్రాజెక్టును పూర్తి చేస్తా. తెలంగాణ రాష్ట్రంలో నకిరేకల్ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా కృషి చేస్తా. నాపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు. నేను సంస్కారం ఉన్న వ్యక్తిని, వాటిని వారి విజ్ఞతకే వదిలేస్తున్నా. చైతన్యవంతులైన నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని వేడుకుంటున్నా.

## మందుల సామేల్‌ను గెలిపించాలని ప్రచారం

శాలిగౌరారం: తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌ను గెలిపించాలని కోరుతూ శాలిగౌరారం మండల కేంద్రంలో మిత్రపక్షాల ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీసుకోవాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్, సీపీఎం, టీడీపీ చింత ధనుంజయ్య, బొడ్డు నగేశ్, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, కూరం లింగయ్య, బొడ్డు శంకర్, నాగులు, కంది సైదులు, వేముల కిరణ్‌కుమార్, అన్నెబోయిన అనిల్, నిమ్మల శంకర్, వేముల శ్రీకాంత్, లింగయ్య, యల్లయ్య, మల్లయ్య, సతీష్, సత్తయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

## తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతిఒక్కరికీ బీమా



మర్రిగూడ : యరగండ్లపల్లిలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ : తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల బీమా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిస్తుందని మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మర్రిగూడ మండలంలోని తిరగండ్లపల్లి, తమ్మడపల్లి, అజ్జిలాపురం, యరగండ్లపల్లి, రాంరెడ్డిపల్లి, శివన్నగూడ, కుదభాక్షపల్లి, అంతంపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాయని అన్నారు. మరోసారి అవకాశం కల్పించి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మూడోసారి కూడా రాష్ట్రంలో కేసీఆర్ సీఎం కావడం ఖాయమన్నారు. మునుగోడులో బీఆర్‌ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, ఎంపీటీసీ గొండికోట రాజమణిహరికృష్ణ, మునగాల నారాయణరావు, మునగాల వెంకటేశ్వర్‌రావు, దంటు జ్యోతిజగదీశ్వర్, లపంగి నరసింహ, రామిడి వెంకటరమణరెడ్డి, బొల్లెంల సంతోష్‌యాదవ్, వర్కాల వెంకటేష్, కొట్టం శివయాదవ్, పల్లె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వీసం సుందర్ ఆదివారం మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్ ఆధ్వర్యంలో మునుగోడు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వర్కాల వెంకటేష్, నర్సింహ, రాజు, యాదయ్య, వెంకటేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయిస్తా

- మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు: ఫార్మా కంపెనీల నిర్మాణాలను వెంటనే నిలిపివేయించి మునుగోడు పరిసర ప్రాంతాల్లో లేకుండా తరమికొడతానని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి, పలివెల, కోతులారం, కొంపల్లి, చీకటిమామిడి గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన మాట్లాడారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, నారబోయిన రవి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జాజుల అంజయ్య గౌడ్, భీమనపల్లి సైదులు, జాల వెంకన్నయాదవ్, బూడిద లింగయ్యయాదవ్, తాటికొండ సైదులు, అనంత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**రాజగోపాల్‌రెడ్డి సతీమణి ప్రచారం**

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మర్రిగూడ మండలంలోని రాజాపేటతండా, రాంరెడ్డిపల్లి, కుదభాక్షపల్లి, వెంకేపల్లి గ్రామాల్లో రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి ఎంపీటీసీ వెన్నమనేని శోభారవీందర్‌రావు, రాందాసు శ్రీనివాస్, మేతరి యాదయ్య, కొడాల వెంకట్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, బేత వెంకటేష్, రాజునాయక్, శివనాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు: కోతులారంలో మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## 'బీఆర్‌ఎస్ పార్టీని ఓడించాలి'

నల్లగొండ టూటౌన్ : దత్తత పేరుతో నల్లగొండను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసిన బీఆర్‌ఎస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని నల్లగొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని సావర్కర్‌నగర్, పద్మానగర్, సతీష్‌నగర్, ఏఆర్‌నగర్, తదితర కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. పోతెపాక సాంబయ్య, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చర్లపల్లి గణేశ్, గాలి శ్రీనివాస్, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్‌ను గెలిపించాలని ప్రచారం



ఓటర్లతో మాట్లాడుతున్న చాడ కిషన్‌రెడ్డి

శాలిగౌరారం: తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ శాలిగౌరారం మండలంలోని తిరుమలరాయునిగూడెంలో ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌరవీరయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పడాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎంతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



మాడుగులపల్లి : ఓటు అభ్యర్థిస్తున్న సుధాకర్‌రెడ్డి

- నల్లగొండ నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మాడుగులపల్లి : ప్రజా సమస్యల పరిష్కారం సీపీఎంతోనే సాధ్యమని నల్లగొండ నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండల కేంద్రంతోపాటు మర్రిగూడెం, ఇందుగుల గ్రామాల్లో ఆదివారం ఆయన గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటంలో సీపీఎం ముందుంటుందని అన్నారు. తనకు ఓటు వేసి అసెంబ్లీకి పంపితే నల్లగొండ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఇందుగుల సర్పంచ్ కన్నయ్య, సీపీఎం మండల సంయుక్త కార్యదర్శి పుల్లెంల శ్రీకర్, మల్లారెడ్డి, చారి, కృష్ణయ్య, పద్మ, కళింగ, రమ, రవి పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్ : ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి సుత్తి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ సీపీఎం నాయకులు ఆదివారం నల్లగొండ పట్టణంలోని పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, దండెంపల్లి సరోజ, పనస చంద్రయ్య, మారయ్య, యాదయ్య, వెంకన్న, ఆంజనేయులు, శ్రీనివాసచారి, హైమద్ పాల్గొన్నారు.

## కృష్ణమాచారికి సత్కారం

నార్కట్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన గిడ్డంగుల సంస్థ విశ్రాంత రీజినల్ మేనేజర్ అద్దంకి కృష్ణమాచారి మనం ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడంతో ఇటీవల డాక్టరేట్ వచ్చింది. దీంతో మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆదివారం కృష్ణమాచారిని ఘనంగా సత్కరించారు. పెదొట సోమయ్య, ప్రముఖ కవి, సాహితీవేత్త డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య, బేతోజు సత్యనారాయణ సిద్ధాంతి, నాగార్జున సత్యనారాయణశర్మ, శివాలయం చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ ధర్మకర్తలు చెల్లెలి శ్రీనివాస్, గుంటోజు రమేష్, గడగోజు సత్యనారాయణ, అందోజు నర్సింహాచారి, మహేందర్, భిక్షమాచారి, ఉత్తరపల్లి అనంతచారి తదితరులున్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం

నల్లగొండ: జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీ సీఈఓ ఎస్. ప్రేమ్‌కరణ్‌రెడ్డి, వై. శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ. ముజీబుద్దీన్, రామకృష్ణ, కె.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మునుగోడులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెరమాండ్ల ప్రమోద్, బెల్లపు శివయ్య, రామలింగయ్య, శ్రీకాంత్, ప్రణయ్, వెంకట్, భాను, ప్రసాద్ పాల్గొన్నారు.

మర్రిగూడ : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వల్లపు కేశవులుగౌడ్, ఆవుల ప్రభుదాస్, రాజేందర్‌నాయక్, ఈద అభి, వంపు చరణ్, అజయ్, సందేష్, శివరాజు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యం



మాట్లాడుతున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

- నల్లగొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల

నల్లగొండ టూటౌన్: నల్లగొండ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డికి విద్యా సంస్థల ఐక్య వేదిక సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆదివారం నల్లగొండలోని ఒక ఫంక్షన్ హాల్‌లో విద్యా సంస్థల ఐక్య వేదిక ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి భూపాల్‌రెడ్డికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల మంజూరులో సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ట్రస్మా గౌరవ అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూపాల్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గాంధీ గ్లోబల్ సంస్థల కార్యదర్శి తలకోల పురుషోత్తంరెడ్డి, డిగ్రీ, పీజీ కళాశాలల సంఘం ప్రతినిధి సామల వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల సంఘం అధ్యక్షుడు చందం శ్రీను, ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి జీవి రావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నల్లగొండ పట్టణంలోని ఆర్‌ఎంపీల సంఘం భవన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి భూపాల్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంతరావు, డా. చెరుకు సుధాకర్, బి. శ్రీనివాసరావు, నర్సింహారెడ్డి, చారి, వెంకటేశ్వర్లు గౌడ్, బ్రహ్మాచారి, రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి

- నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామంలో వారు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధే బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఈద మాధవి, నర్సింహ, ఎంపీటీసీలు అంజయ్య, మేకల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్తయ్య, శాపల్లి సర్పంచ్ ఉపేందర్ తదితరులున్నారు.



నక్కలపల్లి గ్రామంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి

# కాంగ్రెస్ పార్టీతోనే పేదల సంక్షేమం

చిట్యాల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం సాధ్యమని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల, చిట్యాల మున్సిపాలిటీలోని ఏడు, ఎనిమిదో వార్డుల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన శేపూరి మారయ్య, రెముడాల మల్లేష్, మారగోని రమేష్, చేకూరి మహేష్, వాహీద్‌లతోపాటు మరికొందరు కాంగ్రెస్‌లో చేరారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, కాటం వెంకటేశం, పోకల దేవదాసు, శేపూరి యాదయ్య, చిట్యాల పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు జడల చినమల్లయ్య, గుడిపాటి లక్ష్మీనర్సింహ, ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలలో ఓటు అభ్యర్థిస్తున్న వేముల వీరేశం

కేతేపల్లి: తనను గెలిపించాలని కోరుతూ కొప్పోలు, భీమారం, చెర్కుపల్లి గ్రామాల్లో వేముల వీరేశం ప్రచారం నిర్వహించారు. శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి



మొగులయ్యకు పూలదండ వేస్తున్న కార్యకర్తలు

- నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నకిరెకంటి మొగులయ్య

నార్కట్‌పల్లి : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని నకిరేకల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి నకిరెకంటి మొగులయ్య అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నార్కట్‌పల్లిలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడారు. తాను గెలిస్తే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంతోపాటు ఎక్కడ కూడా జరగని అభివృద్ధి నకిరేకల్ నియోజకవర్గంలో చేసి చూపిస్తానని అన్నారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఐతగాని అనిత, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, దళిత మోర్చా అధ్యక్షుడు గోలి ప్రభాకర్, పాల్వాయి భాస్కర్‌రావు, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ నడింపల్లి శ్రవణ్‌కుమార్ తదితరులున్నారు.

## దళితుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కనగల్ : దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కేవీఆర్ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలె విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం కనగల్ మండల పరిధి జి యడవల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొరివి శంకర్, బాషపాక రత్నాకర్, కాడింగు లింగస్వామి, కందుల నాగరాజు తదితరులున్నారు.